


RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక



విలేకరులు కావలెను

తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన

యువతీ యువకులకు జర్నలిస్టుగా పనిచేసేందుకు సదావకాశం

న్యూస్ వార్ దిన పత్రిక

నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో

వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.

94409 91979



నల్లగొండ | epaper.news war.com | గురువారం 28, మే 2026 | సంపుటి :16 సంచిక :60 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00




## కర్ణాటక కొత్త సీఎం

# ప్రమాణ స్వీకారం మే 30..!

2 లో..

### ఈసారి ముగ్గురు డిప్యూటీ సీఎంలు

కర్ణాటకలో నాయకత్వ మార్పుపై కాంగ్రెస్ అధిష్ఠానం చురుగ్గా పావులు కదుపుతోంది. మే 30వ తేదీ శని వారం నాడు కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసే అవకాశాలున్నాయని పార్టీ వర్గాల తాజా సమాచారం. కొత్త మంత్రివర్గంలో ముగ్గురు ఉపముఖ్యమంత్రులకు చోటు కల్పిస్తారని తెలుస్తోంది. వీరిలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఒకరు, ఓబీసీ వర్గానికి చెందిన మరొకరితో పాటు ఒక మహిళ ఉంటారు.

## దేశంలో పెరుగుతున్న

# ఎండలు..



- డీహైడ్రేట్‌కు గురికాకుండా చూసుకోవాలి..
- అవసరం లేకుండా బయట తిరగకూడదు
- దాహంతో ఉన్న వారికి ఒక గ్లాస్ నీరు అందించాలి..
- ఇతరులకు తాగునీరు అందించే వారిని అభినందిస్తున్నా
- అనారోగ్య సమస్యలు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలి..
- ప్రజలకు ప్రధాని మోదీ కీలక సూచనలు

2 లో

దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలకు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎండ తీవ్రత పెరుగుతోందని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు రోజువారీ జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



## కేరళం మాజీ సీఎం పినరయి విజయన్ నివాసంపై ఈడీ దాడులు..

కేరళం మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నివాసంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులకు దిగింది. కొచ్చిన్ మినరల్స్ అండ్ రుటైల్ లిమిటెడ్ కేసులో భాగంగా సోదాలు చేపట్టింది. మాజీ సీఎం నివాసంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు చేస్తున్నారు.

2



## ఉగాండా మహిళకు ఎబోలా లక్షణాలు.. బెంగళూరులో ఐసోలేట్..

2

నగరంలో ఉగాండాకు చెందిన 28 ఏళ్ల మహిళకు ఎబోలా వ్యాధి లక్షణాలు కనిపించడం కలకలం రేపుతోంది. ఉగాం డాలో ఇటీవల ఎబోలా కేసులు మళ్లీ విజృంభిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ దేశం నుంచి వచ్చే వారిని భారత విమానయాన శాఖ అధికారులు నిశితం గా పర్యవేక్షిస్తున్నారు. కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఓ మహిళ చేరుకున్నారు.

## ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే పండించిన

# పంట తడిసి ముద్దయింది

- ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కల్లాల్లో తడిసి ముద్దయిన వడ్లు..
- ఆంక్షలు లేకుండా ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి
- ఇసుక రవాణా ఆపి.. ఆ లారీలను ధాన్యం కోసం వాడాలి
- రైతుల సమస్యలు వదిలేసి రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీలు.
- బీ-గ్రేడ్ ధరతో రైతులను నిలువునా దోచుకుంటున్న మిల్లర్లు.
- తడిసిన వడ్లను పరిశీలించిన మాజీ మంత్రి హరీశ్ రావు

2



ప్రభుత్వం సకాలంలో వడ్లు కొనకపోవడం వల్లే ఆరుగాలం పండించిన పంట తడిసి ముద్దయి ందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంతో పాటు గోనపల్లి, ఇబ్రహీంనగర్ గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.

## అందుకే ఎలక్ట్రిక్ బస్సులను తీసుకొస్తున్నాం : పొన్నం

**హైదరాబాద్:**

కాలుష్యంలో హైదరాబాద్ మరో ఢిల్లీలా మారొద్దని ఎలక్ట్రిక్ బస్సులను తీసుకొస్తున్నామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కూకట్ పల్లి డిపోకు చెందిన 60 ఎలక్ట్రిక్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్ జెండా ఊపి ప్రారంభిం చారు. 540 ఎలక్ట్రిక్ బస్సులను హైదరాబాద్ లోనే తిప్పుతున్నా మని తెలియజేశారు. రాష్ట్రంలో దాదాపు 1000 ఎలక్ట్రిక్



బస్సులను నడుపుతున్నామని వివరించారు. త్వరలోనే ఆర్టీసీ కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలు జరుపుతామని, ఎన్నికైన సంఘాలతో ఆర్టీసీ విలీన పక్రియ ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికులకు పిఆర్ సి అమలు చేస్తామని, ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి రెండో మంగళవారం కార్మికుల సమస్యలు తెలుసుకుంటామని పొన్నం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్, స్థానిక నేతలు పాల్గొన్నారు.



2 లో..


## పోలీసుల కస్టడీకి భగీరథ్.. మొయినాబాద్‌లో ఫామ్‌హౌస్‌కు తరలింపు..

పోక్స్ కేసులో నిందితుడు బండి భగీరథ్‌ను బుధవారం పేట్ బషీరాబాద్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. అనంతరం అతడిని మొయినాబాద్‌లోని అరణ్య ఫామ్‌హౌస్‌కు తరలించారు. సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం భగీరథ్‌ను పోలీసులు ఈ ఫామ్‌హౌస్‌కు తీసుకెళ్లినట్ల తెలుస్తోంది. మరోవైపు భగీరథ్‌ను మూడు రోజులపాటు ప్రశ్నించేందుకు పోలీసులకు కోర్టు అనుమతి ఇచ్చింది. పోక్స్ కేసులో అరెస్టయిన బండి భగీరథ్ చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే.

## ఎస్ఐఆర్ ప్రక్రియకు భారత అత్యున్నత

# న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్

2



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియకు భారత అత్యున్నత న్యాయ స్థానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సాధారణ సవరణ ప్రక్రియకు భిన్నంగా ఉందన్న కారణం తో ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## నీట్ యూజీ 2026 పేపర్ లీక్ కేసు..

# మరో ఇద్దరిని అరెస్టు చేసిన సీబీఐ..

2



నీట్ యూజీ-2026 పేపర్ లీక్ కేసులో మహారాష్ట్రకు చెందిన మరో ఇద్దరిని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అధికారులు అరెస్టు చేశారు. నిందితు ల్లో ఒకరు డాక్టర్ మనోజ్ శిరూరే కాగా.. మరొకరు ప్రముఖ కోచింగ్ సెంటర్ ఫ్యాకల్టీ తేజస్ హర్షద్ కుమార్ షాగా గుర్తించారు.

## బీజేపీతో టచ్‌లో 20 మంది

# టీఎంసీ ఎంపీలు, 50 మంది ఎమ్మెల్యేలు



2

పశ్చిమబెంగాల్‌లో సుదీర్ఘ పాలనకు తెరపడటంతో చిక్కుల్లో పడిన మమతా బెనర్జీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి మరిన్ని చిక్కులు తప్పలే కనిపించడం లేదు. ఆ పార్టీకి చెందిన సుమారు 20 మంది ఎంపీలు, 50 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారేందుకు బీజేపీతో సంప్రదింపులు జరుపుతున్నట్టు బీజేపీ ఎంపీ సౌమిత్రా ఖాన్ తాజాగా బాంబు పేల్చారు.

# కర్ణాటక కొత్త సీఎం ప్రమాణస్వీకారం మే 30..!

## ఈసారి ముగ్గురు డిప్యూటీ సీఎంలు

న్యూఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

కర్ణాటకలో నాయకత్వ మార్పుపై కాంగ్రెస్ అధిష్ఠానం చురుగ్గా పావులు కదుపుతోంది. మే 30వ తేదీ శనివారంనాడు కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసే అవకాశాలున్నాయని పార్టీ వర్గాల తాజా సమాచారం. కొత్త మంత్రివర్గంలో ముగ్గురు ఉపముఖ్యమంత్రులకు చోటు కల్పిస్తారని తెలుస్తోంది. వీరిలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఒకరు, ఓబీసీ వర్గానికి చెందిన మరొకరితో పాటు ఒక మహిళ ఉంటారు. కర్ణాటకలో నాయకత్వ మార్పునకు మార్గం సుగమం చేయాలని, జాతీయ స్థాయిలో కీలకమైన సంస్థాగత బాధ్యత చేపట్టాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను పార్టీ అధిష్ఠానం కోరినట్టు విస్తృత ప్రచారం జరుగుతోంది. రాహుల్ గాంధీ నుంచి నేరుగా ఈ సందేశం రావడంతో సిద్ధరామయ్య సైతం పదవి నుంచి తప్పుకునే అవకాశం ఉందని అంటున్నారు.

### గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరిన సిద్ధరామయ్య

తాజా సమాచారం ప్రకారం, ఈనెల 28న అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్‌ను సిద్ధరామయ్య కోరారు. అదేరోజు తన రాజీనామా పత్రాన్ని అందజేసి, తన డిప్యూటీ డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేస్తారు. 'గురువారంనాడు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్‌ను ముఖ్యమంత్రి కోరిన మాట నిజమే' అని సిద్ధరామయ్య సన్నిహితుడు ఒకరు తెలిపారు.

### మంత్రివర్గంతో బ్రేక్‌ఫాస్ట్ మీట్

సిద్ధరామయ్య పదవి నుంచి తప్పుకోనున్నారనే ఊహాగానాల నేపథ్యంలో తన క్యాబినెట్ మంత్రులతో కీలకమైన బ్రేక్‌ఫాస్ట్ మీట్‌ను ఆయన గురువారం ఉదయం ఏర్పాటు చేయనున్నట్టు అధికారిక వర్గాల సమాచారం. కాగా, ఢిల్లీలో ఉన్న డీకే శివకుమార్ బుధవారం మధ్యాహ్నం బెంగళూరు చేరుకుని తిరిగి గురువారం హస్తినకు వెళ్తారు. ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో జరిగే బ్రేక్‌ఫాస్ట్ సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంది.

# దేశంలో పెరుగుతున్న ఎండలు..

డీహైడ్రేట్‌కు గురికాకుండా చూసుకోవాలి..

అవసరం లేకుండా బయట తిరగకూడదు

దాహంతో ఉన్న వారికి ఒక గ్లాస్ నీరు అందించాలి..

ఇతరులకు తాగునీరు అందించే వారిని అభినందిస్తున్నా

అనారోగ్య సమస్యలు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలి..

ప్రజలకు ప్రధాని మోదీ కీలక సూచనలు



ఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలకు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎండ తీవ్రత పెరుగుతోందని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు రోజువారీ జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని పోస్టు పెట్టారు.

### డీహైడ్రేట్‌కు గురికాకుండా చూసుకోవాలి..

ముఖ్యంగా శరీరం డీహైడ్రేట్‌కు గురికాకుండా చూసుకోవాలని, బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా తాగునీటిని వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఎండ తీవ్రత ఉన్న సమయాల్లో అవసరం లేకుండా బయట తిరగకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దాహంతో ఉన్న వారికి ఒక గ్లాస్ నీరు అందించాలని, ఇళ్ల ముందు, దుకాణాల బయట మట్టికుండల్లో తాగునీరు ఏర్పాటు చేయాలని కోరారు. ఇతరులకు తాగునీరు అందించే వారిని అభినందిస్తున్నానని ప్రధాని పేర్కొన్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రధాని మోదీ సూచించారు.

# కేరళం మాజీ సీఎం పినరయి విజయన్ నివాసంపై ఈడీ దాడులు..

తిరువనంతపురం: న్యూస్‌వార్ ప్రతినిధి

కేరళం మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నివాసంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులకు దిగింది. కొచ్చిన్ మినరల్స్ అండ్ రుటైల్ లిమిటెడ్ కేసులో భాగంగా సోదాలు చేపట్టింది. మాజీ సీఎం నివాసంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు చేస్తున్నారు. రూ.1.72 కోట్ల ఈ మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు.కొచ్చిన్ మినరల్స్ అండ్ రుటైల్ లిమిటెడ్ అనే ప్రైవేట్ కంపెనీ 2018–2019 మధ్యకాలంలో మాజీ సీఎం విజయన్ కుమార్తె టి.వీణకు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ కంపెనీకి ఎలాంటి సేవలు అందించలేదు. అయినప్పటికీ సీఎమ్ఆర్ఎల్ కంపెనీకి రూ.1.72 కోట్లు అక్రమంగా చెల్లించారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే, 2024లో ఈ ఆరోపణలపై విచారణ జరిపేందుకు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ కేసు దాఖలు చేసింది. ఈ కేసులో ఈడీ విచారణను రద్దు చేయాలని కోరుతూ సీఎంఆర్ఎల్ సంస్థ కేరళం హైకోర్టును ఆశ్రయించింది.నిన్న (మంగళవారం) విచారణ చేపట్టిన న్యాయస్థానం.. సీఎంఆర్ఎల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. కోర్టు తీర్పునిచ్చిన మరుసటి రోజే ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. తిరువనంతపురంలోని విజయన్ అద్దె ఇంటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 10 ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు.

# నీట్ యూజీ 2026 పేపర్ లీక్ కేసు.. మరో ఇద్దరిని అరెస్టు చేసిన సీబీఐ..

ఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

నీట్ యూజీ–2026 పేపర్ లీక్ కేసులో మహారాష్ట్రకు చెందిన మరో ఇద్దరిని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అధికారులు అరెస్టు చేశారు. నిందితుల్లో ఒకరు డాక్టర్ మనోజ్ శిరూరే కాగా.. మరొకరు ప్రముఖ కోచింగ్ సెంటర్ ఫ్యాకల్టీ తేజస్ హర్షద్ కుమార్ షాగా గుర్తించారు. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు అరెస్టయిన వారి సంఖ్య 13కి చేరింది.లాతూర్‌లో వైద్యుడిగా మనోజ్ శిరూరే పని చేస్తున్నట్లు సీబీఐ అధికారులు తెలిపారు. ఓ కోచింగ్ సెంటర్ యజమాని కుమారుడితో సహా ముగ్గురు విద్యార్థులకు అతను కెమిస్ట్రీ ప్రశ్నపత్రాలు లీక్ చేయడంలో కీలకపాత్ర పోషించినట్లు ఆరోపించారు. ప్రశ్నపత్రాలను మరో నిందితుడైన పి.వి.కులకర్ణి నుంచి శిరూరే పొందినట్లు తెలిపారు. మరో నిందితుడు తేజస్ హర్షద్ కుమార్ షా.. పుణేలోని ప్రముఖ కోచింగ్ సంస్థ డాక్టర్ అభంగ్ ప్రభు మెడికల్ అకాడమీ(ఆర్పాహీఎ)లో ఫిజిక్స్ ఫ్యాకల్టీగా పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే కస్టడీలో ఉన్న మనీషా హవల్దార్ నుంచి ఆయన ఫిజిక్స్ ప్రశ్నపత్రాలను పొందినట్లు ఆరోపించారు. వీరిద్దరి పాత్రపై మరింత లోతుగా దర్యాప్తు జరుగుతోందని సీబీఐ అధికారులు తెలిపారు.కాగా, నీట్ పేపర్ లీక్ ఘటనపై సీబీఐ 2026 మే 12న కేసు నమోదు చేసింది. అనంతరం దేశవ్యాప్తంగా ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపింది. ఇప్పటివరకు ఢిల్లీ, జైపూర్, గురుగ్రామ్, నాసిక్, పూణే, లాతూర్, అహల్యానగర్ సహా 49 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. ఈ కేసుతో సంబంధం ఉన్న 13 మందిని అరెస్టు చేసి ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్‌లు సహా అనేక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుంది.

# ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే పండించిన పంట తడిసి ముద్దయింది

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కల్లాల్లో తడిసి ముద్దయిన వడ్లు..

ఆంక్షలు లేకుండా ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి


వారం రోజుల పాటు ఇసుక రవాణా ఆపి..

ఆ లారీలను ధాన్యం కోసం వాడాలి

రైతుల సమస్యలు వదిలేసి రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీలు. క్వింటాల్‌కు 5 కిలోల తరుగు, ఏ–గ్రేడ్‌కు బీ–గ్రేడ్ ధరతో రైతులను నిలువునా దోచుకుంటున్న మిల్లర్లు. చిన్నకోడూరులో తడిసిన వడ్లను పరిశీలించిన మాజీ మంత్రి హరీశ్ రావు

సిద్దిపేట: న్యూస్‌వార్ ప్రతినిధి

ప్రభుత్వం సకాలంలో వడ్లు కొనకపోవడం వల్లే ఆరుగాలం పండించిన పంట తడిసి ముద్దయిందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంతో పాటు గోనపల్లి, ఇబ్రహీంనగర్ గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సందర్శించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో కన్నీళ్లు పెట్టుకుంటున్న రైతులను కలిసి.. అధైర్యపడొద్దని, అండగా ఉండి కొట్లాడతామని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు తమ బాధ్యతలను విస్మరించి రైతులను మోసపుచ్చుతూ నాటకాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. వడ్లు, మక్కలు, సన్ ఫ్లవర్, శనగలు, జొన్నలు కొనమంటే కాంగ్రెస్ నాయకులు కేంద్రం మీద నెపం నెడుతున్నారని, మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉండి కూడా బిజెపి వాళ్లు వడ్లు కొనాలని ఇక్కడ ధర్నాలు చేస్తున్నారని, డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగాయని ఇక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ వాళ్లు రోడ్డెక్కుతున్నారని, కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సిఐ లెవీ కోటాను, ఎరువుల కోటాను రాష్ట్రానికి సకాలంలో ఇవ్వకుండా బిజెపి మోసం చేస్తుంటే, రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ రైతులను గాలికి వదిలేసి ఇద్దరూ కలిసి ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారని హరీష్ రావు దుయ్యబట్టారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎరువులకు, వడ్ల కొనుగోళ్లకు ఏనాడూ ఇబ్బంది రాలేదని గుర్తు చేశారు. ఆనాడు కేసీఆర్ కాళేశ్వరం జలాలతో బంగారం లాంటి పంటలు పండిస్తే.. ఇవాళ కొనేవాడు లేక ఆ పంట అమ్ముకోవడం రైతులకు కష్టమైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణంగా రోహిణీ కార్తె నాటికి వడ్ల కొనుగోళ్లు పూర్తవుతాయని, కానీ ఈ ప్రభుత్వం ఆన్ లైన్ ట్యాగింగ్, కొత్త రూల్స్ పేరుతో నెల రోజులు కాలయాపన చేయడం వల్లే నేడు ఈ దుస్థితి దాపురించిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 80% వడ్లు కొన్నాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నారని, హైదరాబాద్ లో ఏసీ రూముల్లో కూర్చుని చెబితే నిజాలు తెలియవని, ఏ మార్కెట్ కి పోయినా ఇంకా సగం ధాన్యం కల్లాల్లోనే ముగ్గుతోందన్నారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని చూసి రైతులు కన్నీరుమున్నీరవుతున్నారని, తడిసిన వడ్లు రేపటికల్లా మొలకలు వచ్చి పగిలిపోతాయన్నారు. వెంటనే ముఖ్యమంత్రి, మంత్రులు స్పందించి కలెక్టర్లు, తహసీల్దార్లు, డీఆర్డీఏ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ పెట్టి.. తడిసిన ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని హరీష్ రావు కోరారు. రైస్ మిల్లర్లు బస్తాకు 43 కిలోలు పెడితేనే దించుకుంటామని, లేకపోతే మిల్లుల దగ్గరకు రావొద్దని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, అధికారుల దృష్టికి తీసుకెళ్తే మిల్లర్లతో మాట్లాడుకోండని చేతులెత్తేస్తున్నారని, ఏ–గ్రేడ్ వడ్లను కూడా బీ–గ్రేడ్ కింద రాస్తూ ఎకరాకు రూ. 6700, అలాగే



క్వింటాల్ కు 3 నుంచి 5 కిలోల తరుగు పేరుతో మరో రూ. 3000.. వెరసి ఒక్కో రైతు రెండు రకాలుగా వేలాది రూపాయలు నష్టపోతున్నారని, రవాణా ఛార్జీలు, హమాలీ ఛార్జీలు, ట్రాక్టర్ల వెయిటింగ్ ఛార్జీలు, కాంటా డబ్బులు అన్నీ రైతుల నెత్తినే రుద్దుతే ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని, తొలుత 90 లక్షల టన్నులు కొంటామన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పుడు 70 లక్షలే కొంటాననడం సిగ్గుచేటు అని చురకలంటించారు. రాష్ట్రంలో కోటి 40 లక్షల టన్నుల దిగుబడి వస్తుంటే, కేంద్రం కేవలం 51 లక్షల టన్నుల కోటానే ఇచ్చిందని, బిజెపి ఎంపీలు ఇక్కడ ధర్నాలు చేయడం కాదు అని, ఢిల్లీకి వెళ్లి రాష్ట్రానికి కోటా పెంచేలా కొట్లాడాలన్నారు.

# ఉగాండా మహిళకు ఎబోలా లక్షణాలు.. బెంగళూరులో ఐసోలేట్..

బెంగళూరు: న్యూస్‌వార్ ప్రతినిధి

నగరంలో ఉగాండాకు చెందిన 28 ఏళ్ల మహిళకు ఎబోలా వ్యాధి లక్షణాలు కనిపించడం కలకలం రేపుతోంది. ఉగాండాలో ఇటీవల ఎబోలా కేసులు మళ్లీ విజృంభిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ దేశం నుంచి వచ్చే వారిని భారత విమానయాన శాఖ అధికారులు నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. అయితే, మే 23న ఉగాండా నుంచి అహ్మదాబాద్ మీదుగా బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఓ మహిళ చేరుకున్నారు.ఈ సందర్భంగా సదరు మహిళలో ఒళ్లునొప్పులు, అలసట వంటి లక్షణాలను ఎయిర్‌పోర్టు సిబ్బంది గుర్తించారు. వెంటనే ఆమెను బెంగళూరు ఇందిరానగర్‌లోని ప్రభుత్వ అంటువ్యాధుల ఆస్పత్రికి తరలించి ఐసోలేట్ చేశారు. మహిళకు ఇప్పటివరకు ఎబోలా వ్యాధి నిర్ధారణ కానప్పటికీ ఆస్పత్రి సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. ఎబోలా నిర్ధారించేందుకు పరీక్ష నమూనాలను పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ )కి తరలించారు. కాగా, మరో రెండు రోజుల్లో ఫలితాలు వెలువడే అవకాశం ఉంది.మరోవైపు భారతదేశంలో ఎబోలా వైరస్ వ్యాధి కేసులు నమోదు కాలేదని, ప్రయాణికురాలి పరిస్థితి నిలకడగానే ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. 'ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో ఇటీవల ఎబోలా వైరస్ వ్యాప్తి చెందిన దృష్ట్యా భారత ప్రభుత్వం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోంది' ఓ ప్రకటనలో పేర్కొంది.

# బీజేపీతో టచ్‌లో 20 మంది టీఎంసీ ఎంపీలు, 50 మంది ఎమ్మెల్యేలు

కోల్‌కతా: న్యూస్‌వార్ ప్రతినిధి

పశ్చిమబెంగాల్‌లో సుదీర్ఘ పాలనకు తెరపడటంతో చిక్కుల్లో పడిన మమతా బెనర్జీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి మరిన్ని చిక్కులు తప్పలే కనిపించడం లేదు. ఆ పార్టీకి చెందిన సుమారు 20 మంది ఎంపీలు, 50 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారేందుకు బీజేపీతో సంప్రదింపులు జరుపుతున్నట్టు బీజేపీ ఎంపీ సౌమిత్రా ఖాన్ తాజాగా బాంబు పేల్చారు.బుధవారంనాడిక్కడ మీడియాతో సౌమిత్రా ఖాన్ మాట్లాడుతూ, టీఎంసీ ఎంపీలు ఆ పార్టీలో కొనసాగే విషయంలో సంతోషంగా లేరని, బీజేపీ నేతలతో సంప్రదింపులు సాగిస్తున్నారని చెప్పారు. '20 మంది నేతలు మాతో టచ్‌లో ఉన్నారు. పార్టీ నాయకత్వం కోరుకుంటే వాళ్లంతా పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నారు. రాబోయే రోజుల్లో టీఎంసీ మొత్తం ఖాళీ అవుతుంది' అని అన్నారు. అయితే బీజేపీతో సంప్రదింపులు సాగిస్తున్న టీఎంసీ ఎంపీల పేర్లను సౌమిత్రా ఖాన్ వెల్లడించలేదు.పశ్చిమబెంగాల్ నుంచి మొత్తం 42 లోక్‌సభ స్థానాల్లో టీఎంసీకి ప్రస్తుతం 29 మంది ఎంపీలు ఉన్నారు. బీజేపీకి 12, కాంగ్రెస్‌కు ఒక ఎంపీ ఉన్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఒక పార్లమెంటరీ పార్టీకి చెందిన మూడింట రెండు వంతుల మంది పార్టీ మారాలనుకుంటే వారిపై అనర్హత వేటు పడదు. టీఎంసీ విషయానికి వస్తే టీఎంసీకి 29 మంది ఎంపీలు ఉన్నందుకు 19 నుంచి 20 మంది ఎంపీలు పార్టీ మారితే అనర్హత వేటు నుంచి వారు తప్పించుకునే వీలుంది.

### అంతా బోగస్..

కాగా, టీఎంసీ ఎంపీలు బీజేపీ వైపు చూస్తున్నారని, ఏ క్షణంలోనైనా పార్టీకి ఉద్వాసన చెప్పవచ్చని సౌమిత్రా ఖాన్ చేసిన వ్యాఖ్యలను బోగస్‌గా టీఎంసీ కొట్టివేసింది. అలాంటిదేమీ జరగదని ఆ పార్టీ సీనియర్ ఎంపీ సౌగత రాయ్ తెలిపారు. 2021 అసెంబ్లీ ఎన్నికలకు ముందు పలువురు టీఎంసీ కీలక నేతలు బీజేపీలో చేరారు. అయితే వారిలో చాలామంది టీఎంసీ తిరిగి అధికారం నిలుపుకోవడంతో బీజేపీ నుంచి వెనక్కి వచ్చేశారు. అయితే ఈసారి మాత్రం రాజకీయ సమీకరణలు భిన్నంగా ఉన్నాయి. ఇప్పుడు 15 ఏళ్ల టీఎంసీ పాలనకు గండికొట్టి బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఈసారి టీఎంసీ ఓటమి తర్వాత పార్టీలో పలువురు నాయకులు బాహాటంగానే పార్టీపై తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్‌ఐఆర్ ప్రక్రియకు భారత అత్యున్నత న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్

ఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్) ప్రక్రియకు భారత అత్యున్నత న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సాధారణ సవరణ ప్రక్రియకు భిన్నంగా ఉందన్న కారణంతో ఎస్‌ఐఆర్ ప్రక్రియను నిలిపివేయలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. బిహార్‌లో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్‌ఐఆర్‌ను సమర్థిస్తూ తీర్పునిచ్చింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమల్య బాగ్చి నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది.విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమల్య బాగ్చి ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజా ప్రాతినిధ్య చట్టం–1950 ప్రకారం ఎస్‌ఐఆర్ ప్రక్రియ నిర్వహించేందుకు ఈసీకి అధికారాలు ఉన్నాయని పేర్కొంది. 'ఎస్‌ఐఆర్ ద్వారా సాధించాలనుకుంటున్న లక్ష్యానికి, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలనే రాజ్యాంగ లక్ష్యానికి ప్రత్యక్ష సంబంధం ఉందని భావిస్తున్నాం. ఈ ప్రక్రియ ప్రస్తుత ఎన్నికల చట్టాలను ఉల్లంఘించడం లేదు. అంతేకాకుండా ఆర్టికల్ 324 కింద రాజ్యాంగ ఆదేశానికి జీవం పోస్తోంది. ఎన్నికల కమిషన్ తన చట్టబద్ధమైన అధికారాలను అతిక్రమించి వ్యవహరించిందని చెప్పలేం' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.కాగా, మే 30 నుంచి 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో మూడో విడత, చివరి దశ ఎస్‌ఐఆర్ ప్రక్రియ ప్రారంభం కానుంది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో ప్రతిపక్ష పార్టీలకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు అయ్యింది.

# పోలీసుల కస్టడీకి భగీరథ్.. మొయినాబాద్‌లో ఫామ్‌హౌస్‌కు తరలింపు..

హైదరాబాద్,

పోక్స్ కేసులో నిందితుడు బండి భగీరథ్‌ను బుధవారం పేట్ బషీరాబాద్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. అనంతరం అతడిని మొయినాబాద్‌లోని అరణ్య ఫామ్‌హౌస్‌కు తరలించారు. సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం భగీరథ్‌ను పోలీసులు ఈ ఫామ్‌హౌస్‌కు తీసుకెళ్లినట్ల తెలుస్తోంది. మరోవైపు భగీరథ్‌ను మూడు రోజులపాటు ప్రశ్నించేందుకు పోలీసులకు కోర్టు అనుమతి ఇచ్చింది. పోక్స్ కేసులో అరెస్టయిన బండి భగీరథ్ చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. అతడిని కస్టడీకి కోరుతూ మేడ్చల్ మల్కాజ్‌గిరి కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు.. బండి భగీరథ్‌ను మూడు రోజుల పాటు పోలీసుల కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది.దీంతో బండి భగీరథ్‌ను చంచల్‌గూడ జైలు నుంచి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. అతడిని మూడు రోజుల పాటు పోలీసులు విచారించనున్నారు. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా.. ఆమెపై అత్యాచారం చేశాడనే ఆరోపణలు బండి భగీరథ్‌పై వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మే 16వ తేదీన అతడిని పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.


న్యూస్ వార్ వార్తా పత్రిక

సంపాదకీయం...

# దేశంలో పెరుగుతున్న చిన్నారుల అదృశ్యం కేసులు

## బొద్దింకలూ భయపెడతాయ్!

వంట ఇంటి మూలల్లో, మురికి ప్రదేశాల్లో కనిపించే బొద్దింక నేడు మీడియాకు ఎక్కింది. కేవలం ఇంట్లోని వారిని భయపెట్టే ఈ చిన్నజీవి ఇవాళ జాతీయ పార్టీని ముఖ్యంగా అధికార భారతీయ జనతా పార్టీని గడగడలాడిస్తున్నది. కాక్రోచ్ జనతా పార్టీ ఒక పది రోజుల క్రితమే 16న ప్రకటించబడింది. రెండు రోజుల్లోనే ఆ పార్టీకి 50,000 మంది ఫాలోవర్లు ఏర్పడ్డారు. చాలా అనూహ్యమైన పరిస్థితులలో తెరమీదకి వచ్చిన ఈ పార్టీకి నాలుగు ఐదు రోజుల్లోనే విపరీతమైన అభిమాన సంఘం ఏర్పడింది. దీని లక్ష్యాలు, లక్షణాలు ఏమైనా కావచ్చు కానీ వరుసగా మూడోసారి అధికారాన్ని చేజిక్కించుకున్నామని విర్రవీగుతున్న కేంద్రంలోని బిజెపికు ముచ్చెమటలు పట్టిస్తున్నది. పర్యవసానంగా దీని వెబ్‌సైట్‌ను తొలగించడం, ఎక్స్ లాంటి సోషల్ మీడియాను నిషేధించడం లాంటి కార్యక్రమాలు చకచగా జరిగిపోయాయి. కాక్రోచ్ జనతా పార్టీ ఇంకా ఒక రాజకీయ పార్టీగా అవతరించలేదు. ఎలక్షన్ కమిషన్ వద్ద రిజిస్టర్ కాలేదు. దీనిని సీరియస్‌గా తీసుకోవాలా వద్దా అనేది మరొక చర్చ. కానీ అది మాత్రం అధికార పార్టీలో చలనం, ప్రజలలో సంచలనం కలిగించింది. మొత్తంగా ఒక గుబులు పుట్టించింది. ఒక చర్చ రేకెత్తించింది. అనే ఒక 30 ఏళ్ల మహారాష్ట్ర యువకుడు అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీలో ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్నాడు. గతంలో అతడు కొంతకాలం ఆమ్‌ఆద్మీ పార్టీ కమ్యూనికేషన్స్ విభాగంలో పనిచేశాడు. కాక్రోచ్ జనతా పార్టీ స్థాపించడంలో ఆయనకు ఒక బలమైన కారణం ఉంది. భారత సర్వోన్నత న్యాయస్థానం 53వ ప్రధాన న్యాయమూర్తి మే 15వ తేదీన ఒక కేసు విషయమై దేశంలోని నిరుద్యోగ యువతను బొద్దింకలతోనూ, పరాన్నజీవులతోనూ పోల్చడం జరిగింది. యువకులు బొద్దింకల లాంటి వారని, ఏ పని లేక కొందరు మీడియా, సోషల్ మీడియాలలో చాలా చురుకుగా పాల్గొంటారని, ఆర్‌టిఐ కార్యకర్తల తయారై సమాజంలో ప్రతి ఒక్కరిపై దాడి చేస్తుంటారని ఆయన కోర్టులో వ్యాఖ్యానించడం జరిగింది. ఈ వ్యాఖ్యలు సహజంగానే అభిజిత్ దీప్కేను బాధించాయి. మరు రోజే ఆయన కాక్రోచ్ జనతా పార్టీ అని వెల్లువెత్తింది. పార్టీని ప్రకటించడంతో ప్రజలనుండి అభిమానం ట్యాగ్ లైన్‌గా బద్ధకస్తుల, నిరుద్యోగుల గొంతుకగా చెప్పుకున్నాడు. దేశంలో నిరాశ నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న యువతకు కొదవలేదు. వారికి ఈ పార్టీ ఒక వేదికగా తోచింది. ఇబ్బడిముబ్బడిగా మద్దతు తెలిపారు. అభిజిత్ అంతటితో ఊరుకోలేదు. తన పార్టీకంటూ కొన్ని సిద్ధాంతాలను, భవిష్యత్తు దృష్ట్యా ఒక మేనిఫెస్టోను కూడా తయారుచేసుకుని ప్రకటించాడు. యువత యొక్క యువత కొరకు యువత చేత నడిపించబడే ఒక రాజకీయ ఫ్రంట్ అని తన పార్టీని అభివర్ణించాడు. లౌకిక సామ్యవాద ప్రజాస్వామిక, బద్ధకస్తుల పార్టీ అని పేర్కొన్నాడు. ఇది ఇప్పుడు పెను రాజకీయ తుఫాన్‌లాగా మారింది. ఇన్‌స్టాలో 20 మిలియన్లకు పైగా ఫాలోవర్స్‌ను సాధించింది. డిజిటల్ జనరేషన్‌ను జెన్ జెడ్‌ను బాగా ఆకర్షిస్తున్నది. ఇది ఒక పేరడీ పార్టీ మాత్రమే. కానీ రాజకీయ వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నది. కుళ్ళిపోయిన సమాజంపై ఈ బొద్దింకల సైన్యం దాడి చేయబోతున్నాయి అనిపిస్తుంది. ప్రశ్నించేవారు పరాన్నజీవులు అవుతారా? అనేక సామాజిక సమస్యలు కూడా ఈ పార్టీ తన మేనిఫెస్టోలో చర్చించింది. నిరుద్యోగులు తమను భారత ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యలు కించపరిచినట్లుగా భావించి తమ ఆగ్రహాన్ని ఈ రూపంగా వ్యక్తపరుస్తున్నారేమో. పని దొరికితే ఎవరూ బద్ధకస్తులుగా తయారవ్వరు. తమ చదువుకు తగిన ఉద్యోగం లభిస్తే నిరుద్యోగిగా ఉండడానికి ఎవరు ఇష్టపడరు. దేశంలో 50 కోట్ల మంది బతుకుతెరువు లభించక అల్లాడుతుంటే ఒక బాధ్యత గల సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి వారిని పరాన్నభుక్కులుగా వ్యాఖ్యానించడం వారిని కలచివేసింది. అందుకే అభిజిత్ పార్టీకి అనూహ్య స్పందన లభించింది. ఇది ప్రభుత్వాలపై ఉన్న అసంతృప్తిని, ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యలపై నిరసనను తెలియజేస్తున్నది. కడుపు మండినవాడి బాధ కడుపు నిండిన వాడికి ఎలా తెలుస్తుంది? ప్రభుత్వాలు చేసే ప్రచారాలు, ఊదరగొట్టే ప్రసంగాలు నిరుద్యోగి కడుపు నింపవు. తరువాత అదే ప్రధాన న్యాయమూర్తి ఎంత వివరణ ఇచ్చుకున్నా ఫలితం లేకపోయింది. తాను కేవలం బూటకపు డిగ్రీలతో కొందరు యువకులు న్యాయవాదులుగాను, మీడియా, సోషల్ మీడియాలో చురుకుగా ఉండడాన్ని ఆయన కాస్త మందలింపుగా విమర్శించినా కొందరు యువత ఆ వ్యాఖ్యలను తీవ్రంగా తీసుకోవడం జరిగింది. అందుకు అభిజిత్ ఇచ్చిన కౌంటర్ కూడా మనల్ని ఆలోచింపజేసేదే. కుళ్ళిన ప్రదేశంలోనే బొద్దింకలు ఉన్నట్లు, కుళ్ళిన సమాజంలోనే బొద్దింకలు మనగలుగుతూ అవి అలాంటి పరిస్థితిని ఎదుర్కొంటాయని చెప్పుకొచ్చాడు. కాక్రోచ్ జనతా పార్టీ ఒక ఆన్‌లైన్ రాజకీయ వ్యంగ్య వేదిక, దాని సోషల్ మీడియా అకౌంట్లో తొలగించినా మరో రూపంలో అది బయటకు వస్తూనే ఉంది. దీనికి ఉన్న ఫాలోవర్స్ అంతా పాకిస్తాన్, ఇంకా ఇతర దేశాల వారేనని ఒక దుష్ప్రచారం జరిగింది. అది పూర్తిగా నిరాధారమైన ఆరోపణ. ఆ వేదిక ఒక జాతీయ వ్యతిరేకమైనదని, ప్రమాదకరమైనదని అభివర్ణించినా అదంతా అబద్ధమే. ఆ వేదిక భవిష్యత్తులో నిలుస్తుందా లేదా అనేది మనం ఇప్పుడే చెప్పలేం. కానీ అది మాత్రం అధికార పార్టీకి ఎండా కాలంలోనూ వెన్నులో చలిపుట్టిస్తున్నది. అధికార పార్టీ ఐటి విభాగం కూడా తన శక్తివంచన లేకుండా ఈ వేదికపై తనదైన శైలిలో వ్యతిరేక ప్రచారం సాగిస్తున్నది. విదేశీ శక్తుల ప్రమేయం ఉన్నదని కేజ్రీవాల్ అనుచర బృందమే ఈ వేదికను ఏర్పాటు చేసినట్లు తన ప్రచారం చేస్తున్నది. కానీ నిజానికి భారతీయులే 94% మంది ఫాలోవర్స్‌గా ఉన్నట్టుగా తెలుస్తున్నది. అంటే ఇదంతా కేవలం ఒక గుబులుతో భయంతో ఉలిక్కిపడిన అధికార పార్టీ ఈ విధమైన విషప్రచారం మొదలుపెట్టింది. ప్రజల్లో వ్యతిరేకత ఉంటే దానిని సరిదిద్దుకోవలసిన కేంద్రం ఈ రకంగా చేయడం కేవలం ఒక భయంతో మాత్రమే. సామాజిక అంతరాలు, సామాజిక అభద్రత, మహిళల రిజర్వేషన్లు, అస్తవ్యస్త పరీక్షల నిర్వహణ, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, అంతకంతకు ప్రబలుతున్న నిరుద్యోగం లాంటివి ఈ కాక్రోచ్ జనతా పార్టీ అస్త్రాలుగా చెప్పుకుంటున్నది. అందుకే అసంతృప్తి, ఆగ్రహంతో ఉన్న కోట్లాది యువత వెంటనే ఈ పార్టీకి ఫాలోవర్లుగా మారిపోయారనేది గమనార్హం. పొరుగు దేశాల్లో యువత ఏ విధంగా వారికి నచ్చని ప్రభుత్వాలపై తిరుగుబాటు చేశారో మనం చూశాం. జన్‌జి విప్లవం అక్కడ ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వాలనే మార్చేసింది. పక్క రాష్ట్రం తమిళనాడులో కూడా విజయన్ పార్టీ యువకులను బాగా ఆకర్షించింది. దానిని తేలికగా తీసుకున్న ప్రధాన జాతీయ పార్టీలు అందుకు మూల్యం చెల్లించాయి. ముఖ్యమంత్రి కనీసం తాను గెలవలేకపోయాడు. రాజకీయాలలో ఎవరినీ తక్కువ అంచనా వేసినా అది సరికాదు. యువత నాడి తెలుసుకొని ప్రభుత్వాలు మసులుకోవాలి. నిర్ణయాలు, విధానాలు వారికి అనుకూలంగా ఉండాలి. గంట గంటకు పెరుగుతున్న ఫాలోవర్ల సంఖ్య దేశంలోని యువతలో నెలకొన్న అసహనానికి అద్దం పడుతున్నది. కొన్ని రాష్ట్రాల్లో జరగబోయే ఉప ఎన్నికలలో కూడా ఈ పార్టీ తరఫున పోటీ చేయడానికి యువత సిద్ధపడుతున్నట్లు చదువుతున్నాం. అంటే ఈ పార్టీ పలు రాష్ట్రాలకు వ్యాపించింది అనేది గమనించాలి. ప్రజలలో పెల్లుబుకుతున్న నిరాశ నిస్పృహలకు ఒక వ్యంగ్య రాజకీయ వేదిక నేడు లభించింది. యువత చాలా ఉత్సాహంగా ఈ పార్టీ పట్ల ఆసక్తి చూపడం ప్రస్తుతం నెలకొన్న వ్యవస్థీకృతమైన దుర్మార్గాలను, దోషాలను ఎత్తిచూపుతున్నది. అన్ని వ్యవస్థలలో చెత్త చెదారం పోగైన సందర్భంగా అవి కుళ్ళిపోతున్న పరిస్థితులలో వాటిని శుభ్రం చేసే బొద్దింకలుగా ఆ యువత సగర్వంగా ముందుకు వస్తున్నది. ఎప్పుడూ ఆన్‌లైన్‌లో ఉంటూ బద్ధకస్తులైన ఆవేశపూరిత నిరుద్యోగ యువత మాత్రమే ఈ పార్టీలో చేరడానికి అర్హులు. వీరు భవిష్యత్తులో ఏ మేరకు అద్భుతాలు సృష్టిస్తారో కాలమే సమాధానం చెప్పాలి. ఇది ఒక ఉద్యమంగా రూపొందుతుందా అనేది కూడా ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బొద్దింకలు భయపెట్టడమే కాదు వ్యవస్థను ప్రక్షాళన కూడా చేయబూనితే ప్రజలు హర్షిస్తారు.




### చిన్నారుల అంతర్థానంపై సుప్రీంకోర్టు ఆందోళన

### కిడ్నాప్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేయండి

### అన్ని రాష్ట్రాలకు సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశం



**న్యూఢిల్లీ,**

దేశవ్యాప్తంగా నానాటికీ పెరిగిపోతున్న చిన్నారుల అదృశ్యం కేసులపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం దేశంలో దాదాపు 47,000 మంది చిన్నారుల ఆచూకీ లభించకుండా పోయిందని, ప్రతి ఏటా ఈ బ్యాక్‌లాగ్ పెరుగుతుండటంపై తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చింది. ఈ వ్యవస్థాగత లోపాలను సరిదిద్దడానికి, అంతర్రాష్ట్ర మానవ అక్రమ రవాణా ముఠాల నెట్‌వర్క్‌ను ఛేదించడానికి సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. చిన్నారుల అదృశ్యం కేసులను కేవలం 'మిస్సింగ్' కేసులుగా కాకుండా, అంతర్రాష్ట్ర ముఠాల కిడ్నాప్ కోణంలోనే దర్యాప్తు చేయాలని స్పష్టం చేసింది. పోలీసుల వద్ద ఉన్న క్రిమినల్ ట్రాకింగ్ డేటాబేస్, చైల్డ్ వెల్ఫేర్ అథారిటీల వద్ద ఉన్న 'విశాల్ వాసిల్య' డేటాబేస్ మధ్య సమన్వయం లేకపోవడాన్ని కోర్టు తప్పుపట్టింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఐదు కీలక ఆదేశాలను జారీ చేసింది. దేశంలోని వివిధ సంస్థలు నిర్వహిస్తున్న చిన్నారుల డేటాబేస్‌లన్నింటినీ అనుసంధానం చేయాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖను కోర్టు ఆదేశించింది. దీనివల్ల పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు , జిల్లా బాలల రక్షణ విభాగాలు చైల్డ్ కేర్ హోమ్‌ల మధ్య సమాచారం రియల్ టైమ్‌లో షేర్ అవుతుంది. చాలా జిల్లాల్లో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశంలోని అన్ని ంఉఈఃజలను తగిన అధికారాలు, మౌలిక సదుపాయాలతో 4 వారాల్లోగా పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఏదైనా చైల్డ్ మిస్సింగ్ కేసు నమోదైన వెంటనే.. అధికారులు ప్రాథమికంగా దానిని కిడ్నాప్ లేదా అపహరణగా భావించి దర్యాప్తు ప్రారంభించాలి. దీనివల్ల ప్రొసీజర్ ఆలస్యం కాకుండా దర్యాప్తులో సీరియస్‌నెస్ వస్తుందని కోర్టు పేర్కొంది. ఒకవేళ ఆ కేసులో హ్యూమన్ ట్రాఫికింగ్ అనుమానాలు ఉంటే.. నిబంధనల ప్రకారం 4 నెలలు వేచి చూడకుండా వెంటనే కేసును బదిలీ చేయాలని స్పష్టం చేసింది. రక్షించిన లేదా రికవరీ చేసిన చిన్నారులను సాధారణంగా 24 గంటల్లోగా వారి కుటుంబాలకు అప్పగించాలి. ఒకవేళ ఆ నిర్దిష్ట చైల్డ్ ట్రాఫికింగ్ లేదా దోపిడీ వెనుక కుటుంబ సభ్యుల ప్రమేయం ఉన్నట్లు అనుమానం వస్తే తప్ప, మిగిలిన సమయాల్లో తక్షణమే తల్లిదండ్రుల వద్దకు చేర్చాలి. కుటుంబ సభ్యులపై అనుమానం ఉంటే ఆ బాధ్యతను చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు చూసుకోవాలి. రక్షించిన ప్రతి బిడ్డకు ఒకే గుర్తింపు ఉండేలా చూసుకోవడం, భవిష్యత్తులో వారి ఆచూకీని సులభంగా పర్యవేక్షించడం కోసం అవసరమైన అధికారిక రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్ ప్రక్రియలను వేగవంతం చేయాలని డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్లను కోర్టు ఆదేశించింది. తద్వారా ఐడెంటిటీ డూప్లికేషన్‌ను నిరోధించవచ్చని పేర్కొంది. 2011 సెప్టెంబరులో చెన్నైలోని విరుగంబాక్కం పరిధిలో 'కవిత' అనే చిన్నారి అదృశ్యమైంది. స్థానిక పోలీసులు, సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు చేసినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులు ఈ కేసును ఆచూకీ లభించనిది గా పేర్కొంటూ క్లోజర్ రిపోర్ట్ ఇచ్చారు. దీనిపై తండ్రి జి. గణేలిష్ దాఖలు చేసిన పిటిషన్‌ను 2025 మార్చిలో మద్రాస్ హైకోర్టు తిరస్కరించింది. చిన్నారి 2011 లో మిస్ అయింది కావున, 2013 లో వచ్చిన హోం శాఖ యాంటీ-ట్రాఫికింగ్ గైడ్‌లైన్స్ దీనికి వర్తించవని హైకోర్టు పేర్కొంది. ఈ తీర్పును సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. 'చిన్నారి ఆచూకీ లభించనంత కాలం, చైల్డ్ ప్రొటెక్షన్ గైడ్‌లైన్స్, యాంటీ-ట్రాఫికింగ్ ప్రొటోకాల్స్ అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది' అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసును సుమోటోగా స్వీకరించి, దేశవ్యాప్తంగా ఉన్న మిస్సింగ్ చిన్నారుల సమస్యపై ఈ సమగ్ర ఆదేశాలు జారీ చేసింది. ఇక, ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టుకు వాయిదా వేసింది. ఆ సమయంలోగా అన్ని రాష్ట్రాలు, అధికారులు దీనిపై నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

## మహాసిమెంట్ కార్మికుల ఆందోళన

### జీతాలు పెంచాలంటూ కర్మాగారం ముందు ధర్నా

**అనకాపల్లి,**

ఎన్నాళ్లు చేసిన అదే కూలి ? అదే స్థాయి, తమ లాభమే కానీ కార్మికుల కష్టం పట్టదా ? అంటూ కార్మికులు నిరసన చేపట్టారు. యలమంచిలి మండలంలోని ములకలపల్లి గ్రామంలో ఉన్న మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద మంగళవారం కార్మికులంతా తమ విధులను ఆపేసి యాజమాన్యం తీరును నిరసిస్తూ మెయిన్ గేట్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సంస్థలో వేరు వేరు కాంట్రాక్టర్ల ద్వారా దాదాపు 500 మంది పైగా రోజు వారి కూలితో పని చేస్తున్నారని కార్మికులు తెలిపారు. తామంతా సంస్థలో చేరి ఎన్ని సంత్సరాలయినా అదే స్థితిలో ఉన్నామని, చేరినప్పుడు ఉన్న కూలీనే ఇప్పటికీ ఇస్తున్నారు తప్ప ఏమాత్రం పెంచలేదని చెప్పారు. ఇప్పటివరకు సంస్థలో స్కిల్డ్ రూ.703, సెమి స్కిల్డ్ రూ.560, అన్ స్కిల్డ్ రూ.470 మాత్రమే ఇస్తూ ఎలాంటి వారంతాపు సెలవులు లేవు, అనారోగ్య సెలవులు లేవు, ఏరోజు వస్తే ఆరోజు మస్తరు పద్ధతిలో నడుపుతున్నారని వివరించారు. ఈ కాంట్రాక్టు కార్మికులు ఏ స్థాయిలో చేరారో, మూడు, ఐదు, ఎనిమిది ఎన్ని సంవత్సరాలు గడిచినా అదే స్థాయిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంత్సరాలుగా ఎలాంటి కూలి పెంపు లేకుండా ఇటీవల రోజుకి రూ.9 పెంచుతూ, ఇది జూన్ నెల నుంచి అమలవుతుందని యాజమాన్యం ప్రకటించిందని తెలిపారు. ఈ పద్ధతి నచ్చని కార్మికులు తమ విధులు బహిష్కరించి ఉదయం నుంచి మండుటెండలోనే నిరసనలు తెలుపుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారంతపు సెలవుతో కూడిన నెల వారి జీతం చెల్లించాలి. 2 సంవత్సరాలు దాటి పని చేస్తున్న వారిని తరువాత స్థాయికి పంపాలి. యూనియన్ ఏర్పాటుకి అవకాశం కల్పించాలని కార్మికులు కోరారు.

## ఎండల తీవ్రత మరింత పెరుగుదల

**హైదరాబాద్,**

ఈ ఏడాది నైరుతి రుతుపవనాల రాక మరింత ఆలస్యమయ్యే పరిస్థితులు ఉన్నట్టు వాతావరణశాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. దీంతో ఎండల తీవ్రత మరింతగా కొనసాగనుంది. వరుసగా రోహిణి రెండోరోజు కూడా ఎండలు మండుతున్నాయి. నిజానికి రుతుపవనాలు ఈనెల 26న కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా వేసినప్పటికీ వాతావరణ మార్పులతో, జూన్ 5నుంచి 10 వరకు నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉన్నదని తెలిపింది. జూన్, జులై, ఆగస్టు, సెప్టెంబర్‌లో ఎల్‌నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదయ్యే సూచనలున్నట్టు హెచ్చరించింది. 20 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాంలో అత్యధికంగా 46.5 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా దండేపల్లిలో 46.4, సూర్యాపేట జిల్లా మద్దిరాలలో 46.4, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 46.3, ఖమ్మం జిల్లా ఏన్కూర్‌లో 46.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని తెలిపింది. రాష్ట్రంలో మరో నాలుగురోజులపాటు తీవ్రమైన ఎండలు, వడగాలులు ఉంటాయని వాతావరణశాఖ వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసినట్టు తెలిపింది.రాష్ట్రవ్యాప్తంగా వడదెబ్బ మృతుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. ఈ క్రమంలోనే ఆదివారం ఒక్కరోజే దాదాపు 42మంది మృతి చెందారు. ఒక్క వరంగల్‌లోనే అత్యధికంగా 20మంది మృతి చెందగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10మంది, కరీంనగర్‌లో 8 మంది, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున మృత్యువాతపడ్డారు. రాబోయే రోజుల్లో కూడా 43 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అధికారులు హెచ్చరించారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్నం వరకు ఎండలు దంచికొట్టగా, సాయంత్రం మాత్రం అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిశాయని వివరించింది. ముఖ్యంగా నల్లగొండ, వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసినట్టు తెలిపింది. కామారెడ్డి, మెదక్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో మోస్తరు వాన కురువగా, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్‌లో భారీ వర్షం కురిసినట్టు పేర్కొన్నది.


## వైఎస్ రాజారెడ్డి అరచకాలు అన్నీఇన్నీకావు

### వైఎస్ మరణం ఎలా జరిగిందో అందరికీ తెలుసు

### జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ అనకాపల్లి ఎంపి సిఎం రమేశ్

**అమరావతి,**

పులివెందులలో వైఎస్ రాజారెడ్డి చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావని బీజేపీ అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ చెప్పుకొచ్చారు. వైఎస్ ఎలా చనిపోయారో అందరికీ తెలుసునని... ఈ విషయంలో జగన్ సెల్ఫ్ గోల్ వేసుకున్నారని సెటైర్లు గుప్పించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి తండ్రి రాజారెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రౌడీషీట్ ఉందని విమర్శించారు. ఓ కులాన్ని అడ్డం పెట్టుకుని దొంగతనాలు చేయించి డబ్బు గడించిన చరిత్ర రాజారెడ్డిదని ఎద్దేవా చేశారు. శనివారం అమరావతి వేదికగా మీడియాతో ఎంపీ రమేశ్ మాట్లాడారు. ఓ మైన్ ఓనర్‌ను అంతమొందించి రాజారెడ్డి గనులు దక్కించుకుని ధనవంతుడయ్యారని విమర్శించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి మరణాన్ని, మాజీ మంత్రి వివేకారెడ్డి మరణాన్ని జగన్ వేరేలాగా చిత్రీకరిస్తున్నారని ఎంపీ రమేశ్ అన్నారు. వివేకా హత్య కేసులో జగన్ హస్తం ఉందా..?, లేదా..? అనేది ఓపెన్ పోల్ పెట్టాలని సవాల్ చేశారు. ఈ కేసుతో జగన్‌కి సంబంధం లేదని వస్తే తాను రాజకీయాలు వదిలేస్తానని ఛాలెంజ్ చేశారు. ప్రజలకు జగన్ హత్యా రాజకీయాల గురించి తెలిసిపోయిందని.. అందుకే ఆయన ఇప్పుడు తాను మంచివాడిని అని చెబుతున్నారని అన్నారు. వివేకా కేసులో సీబీఐ విచారణ చేసి భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసిందని ప్రస్తావించారు. ఎస్టీ కులాన్ని అడ్డుపెట్టుకుని రాజారెడ్డి దోపిడీలు చేశారని.. ఇలా పోలీసుల రికార్డుల్లో కూడా ఉందని గుర్తుచేశారు. పులివెందులలో పార్నపల్లి గ్రామంలో రాజారెడ్డి చేసిన



ఆకృత్యాలకు ఇంకా సజీవ సాక్షులు ఉన్నారని చెప్పుకొచ్చారు. రాజారెడ్డి ఎందరినో రాజకీయ లబ్ధి కోసం హత్య రాజకీయాలు చేశారని ఆరోపించారు. రాజారెడ్డిని హత్య చేసింది ఆయన వల్ల ఇబ్బంది పడిన బాధితులేనని చెప్పుకొచ్చారు. రాజారెడ్డి మీద రౌడీషీట్ సహా పలు కేసులు గతంలో ఉన్నాయని ప్రస్తావించారు. ఆ సమయంలో చంద్రబాబు సీఎం కాదని.. టీడీపీ ప్రభుత్వమే లేదని ఎంపీ సీఎం రమేశ్ పేర్కొన్నారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా నల్లగొండ జిల్లా వాసి చింతకాయల ఝాన్సీ నియామకం

నల్లగొండ, మే 27 (న్యూస్ వార్)

భారతీయ జనతా యువమోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి, నల్గొండ జిల్లాకు చెందిన చింతకాయల ఝాన్సీ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండె గణేష్ అధికారికంగా ఒక ప్రకటనలో వెల్లడించారు. నల్గొండ జిల్లా అనుముల మండలం శ్రీనాథపురం-అంబటిపల్లి గ్రామానికి చెందిన మణెమ్మ, శ్రీనివాస్ దంపతుల కుమార్తె ఝాన్సీ. ఎల్.ఎల్.ఎం పూర్తి చేసి, ప్రస్తుతం ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఫిలాసఫీ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పుణికిపుచ్చుకున్న ఝాన్సీ. గతంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్య సమితి సభ్యురాలిగా చురుకైన పాత్ర పోషించారు. తనను తెలంగాణ రాష్ట్ర బీజేవైఎం



కార్యదర్శిగా నియమించడం పట్ల ఝాన్సీ హర్షం వ్యక్తం చేశారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పోరాడుతానని ఆమె స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన బీజేపీ, బీజేవైఎం రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇంతటి గుర్తింపు రావడానికి ప్రధాన కారణమైన ఏబీవీపీ నాయకులకు, తోటి కార్యకర్తలకు ఆమె ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## చండూరు ప్రభుత్వ పాఠశాల బాలికలకు పురస్కారాలు



చండూర్ మే 27 (న్యూస్ వార్ )

కోమటిరెడ్డి సోదరులు స్థాపించిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించే విధంగా పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం అందించే ప్రత్యేక పురస్కారాలను మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో చండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025 -26 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాలల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలు కారింగు ఐశ్వర్య, సోమ గౌతమి, కొంపెల్లి గుణశ్రీ లు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలోసోమ గౌతమి ఆంగ్లంలో మాట్లాడి అందరిని ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయులు ఏ. కోటీశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు బి. సైదులు, కళ్లెం వెంకటరెడ్డి, జి. వెంకటేశ్వర్లు కే.శ్రీనివాస్ వై.యాదగిరి ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాల్గొన్నారు. చండూరు ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినిలు ఈ పురస్కారాలు అందుకోవడం పట్ల చండూరు పట్టణ ప్రజలు తమ ఆనందాన్ని వెలిబుచ్చారు.

## ఉచిత శిక్షణ పొంది ఉపాధి కల్పించుకోండి

### స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో గ్రామీణ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ - సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్ కిషోర్ రెడ్డి

చౌటుప్పల్ 27 ( న్యూస్ వార్ )



బుధవారం రోజు స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ శిక్షణ ప్రాంగణంలో లయన్స్ క్లబ్ సౌజన్యంతో నిర్వహించిన టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ శిక్షణ కేంద్రంలో ఉచిత శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి చౌటుప్పల్ లైన్స్ క్లబ్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా అధ్యక్షత వహించారు. స్వామి రామానంద తీర్థ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ 1995లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు దూర దృష్టితో గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని జలాల్పురం గ్రామంలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థను 100 ఎకరాల విస్తీర్ణంలో ప్రారంభించారని తెలిపారు. ఈ సంస్థలో 18 రకాల వృత్తి విద్య కోర్సులలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. 400 మందికి హాస్టల్ సౌకర్యం కూడా ఉందని తెలిపారు ప్రతి కుటుంబం ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలంటే మంచి విద్యా అవసరం అన్నారు. మహిళలు కూడా స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందినట్లయితే వారికి కుటుంబంలో గౌరవం ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, టైలరింగ్ ఎంబ్రాయిడరీ శిక్షణ పొందిన మహిళలు ఈ వృత్తి ద్వారా ఆదాయం సంపాదించాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ మోగుదల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ, తాను కూడా స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో కంప్యూటర్ కోర్సులో శిక్షణ పొందానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తిరందాసు జగన్నాథ్, లయన్స్ జోనల్ చైర్మన్ పోలోజు శ్రీనివాసచారి, కార్యదర్శి అతహర్ పాషా, కోశాధికారి సిలువేరు మంగయ్య, గోశిక కరుణాకర్, లయన్స్ క్లబ్ సభ్యులు, ఇన్స్ట్రక్టర్ రుద్ర బాలభారతి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఉచిత యోగ, మెడిటేషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

చౌటుప్పల్ మే 27 (న్యూస్ వార్ ) మండల పరిధిలోని ఎస్ లింగోటం గ్రామంలో సర్వేజనా సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత యోగ, మెడిటేషన్ సెంటర్ను విద్యార్థులు, గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పతాంజలి యోగ సమితి జిల్లా ఉపాధ్యక్షులు పల్సం పాపయ్య గౌడ్ బుధవారం పత్రిక ప్రకటనలో కోరారు వేసవి సెలవులలో నిర్వహిస్తున్న ఈ ఉచిత యోగ మెడిటేషన్ శిక్షణ అవకాశాన్ని విద్యార్థులు విరివిగా ఉపయోగించుకోవాలన్నారు. యోగాతో ఆరోగ్యం పది కాలాలపాటు పదిలంగా ఉంటుందని తెలిపారు.



## చౌటుప్పలలో బీసీ హాస్టల్ ను తిరిగి ప్రారంభించండి



చౌటుప్పల మే 27 ( న్యూస్ వార్ )

ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్లో మూసివేసిన బీసీ హాస్టల్ ను తిరిగి ప్రారంభించాలని ఇన్చార్జ్ ఆర్డిఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు దాసరి ప్రకాష్ మాట్లాడుతూ గతంలో చౌటుప్పల్ మండలంలో బీసీ హాస్టల్ ఉండేదని దానిని మూసివేయడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాబట్టి బీసీ హాస్టల్ ను వెంటనే తిరిగి ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ తరపున డిమాండ్ చేశారు.కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కావస్తుందని గ్రామాల నుంచి విద్యాభ్యాసం కోసం వచ్చే పేద విద్యార్థులకు బీసీ హాస్టల్ లేకపోవడం పెద్ద సమస్యగా మారిందని దినివల్ల నిరుపేద, తల్లితండ్రులు లేని విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితిలో ఉన్నారని. బీసీ హాస్టల్ ఏర్పాటు చేయడం వల్ల ఇలాంటి విద్యార్థులకు చదువుకునే పరిస్థితి ఉంటుంది. కాబట్టి చౌటుప్పల్ మండలం లో బీసీ హాస్టల్ ఏర్పాటు చేయాలని వారు సమర్పించిన వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. చౌటుప్పలలో బీసీ హాస్టల్ ను తిరిగి ప్రారంభించడంలో అధికారుల నిర్లక్ష్యం సరికాదని, బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకునేందుకు ఉపయోగపడి ఆసరాగా నిలిచే బీసీ హాస్టల్ లేకపోవడంతో విద్యార్థులకు చదువుకు భారంగా మారి బాల కార్మికులు గా మారుతున్నారని కాబట్టి చౌటుప్పల్ మండలంలో బీసీ హాస్టల్ ను వెంటనే పునరుద్ధరణ చేయాలని కోరారు. ఈ సమస్యపై నిర్లక్ష్యంతో వ్యవహరించి బీసీ హాస్టల్ ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తుంటే తాము చూస్తూ ఊరకుండమని విద్యార్థులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ మండల నాయకులు శీను శివ పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ లో చేరిన సామాజిక కార్యకర్త సోఫీ మజార్ హుస్సేన్

నారాయణపేట పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త సోఫీ మజార్ హుస్సేన్ సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు భూపాల్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఇటీవల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రోడ్ల సమస్యలపై జరిగిన ధర్నా సందర్భంగా ఆయన ఆ పార్టీలో చేరడం జరిగింది. ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాడుతున్న సిపిఎం పార్టీ పట్ల ఆకర్షితులయ్యానని , బడుగు , బలహీన వర్గాల కోసం, మైనార్టీల కోసం,దేశం కోసం సిపిఎం పార్టీ చేస్తున్న పోరాటం స్ఫూర్తిదాయ కమని సోఫీ మజార్ హుస్సేన్ తెలిపారు.భారత రాజ్యంగాన్ని, లౌకికత్వాన్ని కాపాడాలన్నారు .దేశ రాజకీయాలలో సీపీఎం పార్టీ ఘనమైన పాత్ర నిర్వహిస్తోందన్నారు.నారాయణపేట పట్టణ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని తెలిపారు.

## బక్రీద్ వేళ గోవుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం

### కోయిలకొండ ఎక్స్‌రోడ్ చెక్‌పోస్ట్ వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు

బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లాలో గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీస్ శాఖ అప్రమత్తమైంది. జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య కోయిలకొండ ఎక్స్‌రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను బుధవారం సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఆయన పలు కీలక సూచనలు చేశారు. జిల్లాలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గోవుల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అక్రమ రవాణా నివారణకు పోలీస్ శాఖ, పశుసంవర్ధక శాఖ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. చెక్‌పోస్ట్ వద్ద పోలీస్ సిబ్బందితో పాటు పశుసంవర్ధక శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది సంయుక్తంగా విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు.

## జిల్లాలో అకాల వర్షానికి తడిసిన వరిధాన్యంను కొంటాం రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు .. జిల్లా కలెక్టర్ కె హైమావతి

సిద్దిపేట జిల్లాలోని అన్ని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిచిన వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుంది. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ కే. హైమావతి తెలిపారు సిద్దిపేట జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు.రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సరంలో రభీ సిజన్ లో 3.81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు.ఈ సీజన్లో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేయడానికి జిల్లాలో 427 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.ఇప్పటివరకు మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని పేర్కొన్నారు ఇంకా లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు అకాల వర్షం కు తడిసిన ధాన్యాన్ని కొంద్రా కేంద్రాలలో ఉన్న ధాన్యం వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొంటామని రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు కలెక్టర్ వెంట అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మరికల్లో పిడుగుపాటుతో రెండు ఎద్దులు మృతి ;

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్ర సమీపంలో మంగళవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షంలో పిడుగు పడిన ఘటనలో రెండు ఎద్దులు చనిపోయాయి. తీలేరు గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటన్న సొంత ఎద్దు పిడుగు లాక్కుని మృతి చెందగా, ఆ ఎద్దు సుమారు రూ.80 వేల విలువైనదిగా ఆయన తెలిపారు.అప్పంపల్లి గ్రామానికి చెందిన గోటూరు శేఖర్ రెడ్డి కు చెందిన మరో ఎద్దు కూడా పిడుగునుండి మృతిచెందింది. ఎద్దుల మరణంతో సంబంధించిన రైతుల కుటుంబాల్లో తీవ్ర దుఃఖం నెలకొంది.పరిస్థితిని తెలుసుకునేందుకు స్థానిక అధికారులు ప్రాంతాన్ని సందర్శించి. రైతులు పిడుగు కారణంగా కలిగిన ఆర్థిక నష్టానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నారు.

## శిబిరంలో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణకు అవగాహన సదస్సు;

సఖి వన్ స్టాప్ సెంటర్‌లో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామ ప్రజా పాలన --- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల భాగంగా మహిళా వారోత్సవాల్లో బుధవారం నిర్వహించిన అవగాహన శిబిరంలో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణకు సంబంధించిన చట్టంపై వివరణాత్మకంగా సూచనలు ఇచ్చారు. శిబిరాన్ని జిల్లా కేంద్రంలోని వివిధ శాఖల్లో పని చేయు మహిళా ఉద్యోగులు, శాఖాధిపతులు, స్థానిక సంస్థల ప్రతినిధులు కోసం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పని ప్రదేశాల్లో జరిగే లైంగిక వేధింపులపై వర్తించే చట్ట నిబంధనలు, అంతర్గత కమిటీలు, స్థానిక కమిటీలు ఏర్పాటు విధానం, ఆ కమిటీల బాధ్యతలు వివరించారు. ప్రభుత్వ మరియు సంస్థల్లో అవసరమైతే తప్పనిస?గా కమిటీలు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం, కమిటీ సభ్యుల ఎంపిక, విచారణలో గోప్యతను ఎలా పరిరక్షించాలో స్పష్టం చేశారు. లైంగిక వేధింపుల ఫిర్యాదులను స్వీకరించడం, పర్యవేక్షణ, విచారణ ప్రక్రియలు, బాధితులకు తక్షణంగా తీసుకోవాల్సిన రక్షణా చర్యలు గురించి సవివరంగా అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ూఇవ-దీశీఇ వంటి ఫిర్యాదు నమోదు పథకాల ద్వారా ఆన్లైన్ విధానాలు, ఫిర్యాదు ఎలా నమోదు చేయాలో ప్రదర్శన చూపించారు మరియు స్థానికంగా అందుబాటులో ఉన్న సహాయ వనరుల వివరాలు ఇచ్చారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ శ్వేత సత్య యాదవ్, వైస్ చైర్మన్ మంజుల, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, డీడబ్ల్యూ ఓ రాజేందర్ గౌడ్, వైద్యాధికారులు, జిల్లా సంక్షేమ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, ఇతర విభాగాల అధికారులు మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు. పరిచయం పొందిన వారు చట్టంపై అవగాహన పెరిగినదని, వివిధ కార్యాలయాల్లో సంభవించే సంఘటనలను వెంటనే నివేదిస్తామని చెప్పారు.




Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,